మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 225
పేజీలు : 4

సోమవారం 16.03.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in


ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## డ్రగ్స్ కేసుపై స్పందించిన టీపీసీసీ చీఫ్

**టి మీడియా, మార్చి 15,హైదరాబాద్:**
మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈగల్ బృందం కర్తవ్యాన్ని నెరవేరుస్తుందని, ఇందులో ఎలాంటి రాజకీయం లేదని ఆయన పేర్కొన్నారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బృందం సమాధానం చెప్పాలని పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. కేటీఆర్, ఆయన అనుచరులు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు అనుమానాలు ఉన్నాయని, అవసరమైతే కేటీఆర్ డక్స్ పరీక్షలకు సిద్ధం కావాలని, అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యేలందరం పరీక్షలు చేసుకుందామన్నారు. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ గుర్తు చేశారు.

# కార్పొరేట్ గుప్పిట్లో ఆర్టీసీ




- కొత్త కొలువులకు హాల్ట్
- 18 వేలు తగ్గిన ఉద్యోగులు, కార్మికులు

**టి మీడియా, మార్చి 15,హైదరాబాద్ బ్యూరో :**
ప్రజారవాణాకు సంబంధించి పటిష్టమైన వ్యవస్థ ఉన్న ఆర్టీసీ. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలతో ఆ సంస్థ రోజురోజుకూ కునారిల్లుతోంది. ఒక్క బస్సు కొత్తగా వస్తే, ఐదుగురికి కొత్తగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని గతంలో ఆర్టీసీపై నమ్మకం ఉండేది. ఇప్పుడు ఒక కొత్త ఈవీ బస్సు వస్తే, సంస్థలో పనిచేస్తు న్న ఐదుగురు ఉద్యోగులు, కార్మికుల కొలువులుపోయే రోజులు దాపురించాయని ఆర్టీసీ కార్మిక సంఘాలు లబోదిబో మంటున్నాయి. ప్రభుత్వం ప్రైవేటీకరణ దిశగా తీసుకుంటున్న చర్యలు, కార్పొరేట్ సంస్థలకు ఎర్ర తివాచీలు పరిచిమరీ వ్యాపార అవకాశాలను కల్పించడంతో.. ఆర్టీసీ ఉద్యోగ, కార్మిక శక్తి రోజురోజుకూ సన్నగిల్లుతోంది.

### అప్పట్లో ఘనత..

తెలంగాణ ఆర్టీసీ సంస్థ అంటే రాష్ట్ర ప్రజలకే కాదు.. చుట్టుపక్కల సరిహద్దు రాష్ట్రాల్లోని ప్రజలకుకూడా ఎనలేని నమ్మకం, భరోసా ఉండే ప్రజా రవాణా వ్యవస్థ. రాష్ట్రం మొత్తంపై 106 బస్సు డిపోలు, 3 వర్క్‌షాప్‌లు, బస్ భవన్, తార్నాక ఆసుపత్రి, మూడు ఈడీ ఆఫీసులతో కళకళలాడుతూ కనపడేది. మొత్తం బస్సులు 10 వేలకుపైగానే ఉండేవి. ప్రతిరోజూ సుమారు కోటి మందికిపైగా ప్రజ లు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేవారు. ఇదంతా ఒకప్పటి మాట. అన్నింటికంటే ఎక్కువగా చెప్పుకోవాల్సింది.. ఆర్టీసీలోకి ఒక కొత్త బస్సు తీసుకొస్తే ఐదుగురికి కొత్తగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చినట్టుగా ఘనంగా చెప్పుకునేవారు. రాష్ట్రంలో అత్యధిక మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న సంస్థలుగా ఆర్టీసీ, సింగరేణి, విద్యుత్తు సంస్థలు పోటాపోటీగా ఉండేవి. అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలుకూడా ఇదే విషయాన్ని చెప్పుకుం టూ, ఆర్టీసీ ద్వారా వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నట్టుగా ఘనంగా ప్రకటించేవి.

### పుష్కర కాలంలో..

ఆర్టీసీ ఇప్పుడు ప్రాభవం కోల్పోవడానికి ప్రధాన కారణం ప్రభుత్వమేనని కార్మిక సంఘాలు బలంగా చెబుతున్నాయి. 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఆర్టీసీ కూడా తెలంగాణ, ఏపీగా విడిపోయింది. అప్పుడు తెలంగాణ ఆర్టీసీలో మొత్తం సు మారు 58 వేల మంది ఉద్యోగులు, కార్మికులు ఉండేవారు. ఇందులో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, శ్రామిక్‌లు, హెల్పర్లు, సూపర్‌వైజర్లు, అధికారులు, ఇంజనీర్లు.. ఇలా అందరూ అన్ని విభాగాల్లోనూ ఉండేవారు. అయితే 2026 వచ్చేసరికి ఈ ఉద్యో గులు, కార్మికుల సంఖ్య 40 వేలకు పడిపోవడం గమనార్హం. అంటే పుష్కర కాలంలో మొత్తం 18 వేల మంది వరకు ఉద్యోగులు, కార్మికుల సంఖ్య తగ్గిపోయింది.







### తగ్గిపోవడం ఖాయం..

ఇప్పటికే రాష్ట్రంలో సుమారు 500 ఈవీ బస్సులు నడుస్తున్నాయి. ఇవి ఎక్కువగా హైదరాబాద్ నగరంతోపాటు.. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ఎంపిక చేసిన డిపోల్లో ఈవీ బస్సులను నడిపిస్తున్నారు. మరికొద్ది నెలల్లో మరో 2 వేల ఈవీ బస్సులు విడతల వారీగా రానున్నాయి. రాష్ట్రంలో ఉన్న 6 రీజియన్లలో ఒక్కో డిపో చొప్పున ఈవీ బస్సుల ను కేటాయించారు. ఈవీ బస్సులను ప్రవేశపెట్టిన డిపోల్లోని ఆర్టీసీ ఉద్యోగుల, కార్మి కులు, సిబ్బందిని ఇతర డిపోల్లోకి బలవంతంగా అడ్జస్ట్ చేశారు. యధాప్రకారం కార్పొ రేట్ సంస్థలు నియమించుకున్న సిబ్బంది, ఉద్యోగులతో ఈవీ బస్సులను నడిపిస్తున్నారు. అంటే.. భవిష్యత్తులో కొత్తగా వచ్చే ఈవీ బస్సులను బట్టి.. ఆర్టీసీ సిబ్బందిని ఇతర డిపోల్లోకి అడ్జస్ట్ చేయడం ఖాయంగా కనపడుతోంది. హైదరాబాద్ నగర పరిధిలో మొత్తం 16 డిపోలు ఉన్నాయి. ఇందులో సుమారు 13 నుంచి 15 వేల మంది ఉద్యోగులు, కార్మికు లు పనిచేస్తున్నారు. భవిష్యత్తులో వచ్చే కొత్త ఈవీ బస్సులను ఎక్కువగా సిటీ పరిధిలోనే తీసుకొస్తామని అధికారులు చెబుతున్నారు. అంటే.. సిటీ పరిధిలో ఉండే కార్మికులు, ఉద్యోగులే మొదటగా ప్రభావితం అవుతారని కార్మిక సంఘాలు అంటున్నాయి. సిటీలో మొత్తం ఈవీ బస్సులను ప్రవేశపెడితే.. సిటీ పరిధిలో ఉన్న డిపోల్లోని ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులందరినీ.. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న డిపోల్లో అడ్జస్ట్ చేయకతప్పని పరిస్థితే కనపడుతోంది. అంటే.. కొత్త బస్సులతో కొత్త ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు పక్కనపెడితే.. ఉన్న ఉద్యోగులు, కార్మికులకు ఇతర ప్రాంతాలకు వెళ్ళాల్సిన ప్రమాదం పొంచి ఉందని కార్మిక వర్గాలు గగ్గోలు పెడుతున్నాయి.

### రిక్రూట్‌మెంట్

గడిచిన 12 ఏండ్లుగా ఎలాంటి రిక్రూట్‌మెంట్ లేదని కార్మిక సంఘాలు గగ్గోలు పెడుతున్నాయి. ఏదో నామమాత్రంగా తాజాగా 3 వేలకుపైగా ఉద్యోగులు, కార్మికుల కోసం ఒక భర్తీ ప్రక్రియను చేపట్టారు. వాస్తవానికి ఒక కొత్త బస్సు వస్తే ఐదుగురికి కొత్తగా ఉపాధి లభిస్తుందనేది ఆర్టీసీలో కీలకమైన సూత్రం. కానీ కొత్త బస్సులు వస్తున్నా.. ఈ సూత్రం పనిచేయడం లేదు. ఎందుకంటే.. డ్రైవర్‌కే కండక్టర్ బాధ్యతలను (టికెట్ ఇచ్చే యంత్రాలతో) అప్పజెప్పుతున్నారు. అలాగే డిపోల్లో పనిచేసే ఉద్యోగులు, టెక్నీషీయన్లు, శ్రామిక్‌ల సంఖ్యకూడా యేటికేడు తగ్గుతోంది. రిటైర్మెంట్ అవుతున్నారు. కానీ అ స్థాయితో కొత్తగా ఉద్యోగులు, కార్మికులను భర్తీ చేయడం లేదు.

### ఈవీ బస్సుల రాకతో..

నిజానికి కాలుష్యం కారకమైన సంప్రదాయ ఇంధనంతో నడిచే ఆర్టీసీ బస్సుల స్థానంలో కాలుష్యం రహిత, కర్బన ఉద్గారాల రహితమైన ఈవీ బస్సులను తీసుకురావాలని ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు కోరుకుంటున్నారు. అయితే ఈవీ బస్సు లను కొత్తగా ఆర్టీసీలోకి చేర్చడంతో తమ ఉద్యోగ భద్రత ప్రమాదం పడకూడదంటూ వారు కోరుతున్నారు. డిమాండ్ చేస్తున్నారు. అయితే కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఇం దుకు భిన్నంగా కనపడుతోంది. ఈవీ బస్సులను తయారుచేయడానికి ప లు కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభు త్వం గ్రాంట్ ఇస్తోంది. ఈ బస్సులను రాష్ట్ర ప్రభుత్వం ఆర్డర్‌పై తీసుకుంటోంది. అయితే ఈ ఈవీ బస్సులను పూర్తిగా ఆర్టీసీకి ఇవ్వకుండా.. కేవలం అద్దెకు మాత్రం కార్పొరేట్ సంస్థలు ఇస్తున్నాయి. పైగా ఈవీ బస్సులకు కావాల్సిన డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, నిపుణులు, సూపర్‌వైజర్లు, అధికారులనుకూడా కార్పొరేట్ సంస్థలే ఔట్‌సోర్సింగ్ చేసుకుంటున్నా యి. కేవలం మహాలక్ష్మి పథకం అమ లు అవుతున్న బస్సుల్లో మాత్రమే ఆర్టీసీ కండక్టర్లను ఉపయోగించుకుంటున్నారు. మిగతా డ్రైవర్లు, టెక్నీషి యన్లు, సూపర్‌వైజర్లను కార్పొరేట్ సంస్థలే నియమించుకోవడంతో.. ఉ ద్యోగాల సంఖ్య పెరగడం లేదు. పైపె చ్చు ఆర్టీసీ ఉద్యోగులనుకూడా ఉపయోగించుకోవడం లేదు.

## విజయ్‌కు బీజేపీ భారీ ఆఫర్

- డిప్యూటీ సీఎం పదవి, 80సీట్లు
- పొత్తు వార్తలను తోసిపుచ్చిన అన్నాడీఎంకే

**టి మీడియా, మార్చి 15,చెన్నయ్:**
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనున్న నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ వేడి రాజుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో విజయ్? పార్టీ పొత్తు ఉంటుందనని గత కొన్ని రోజులుగా వార్తలొస్తున్నాయి. ఈ క్రమంలో బీజేపీతో కలిసి పోటీ చేసే ప్రసక్తే లేదని టీవీకే పార్టీ స్పష్టం చేసింది. అయినా ఈ పొత్తు వార్తులు వస్తూనే ఉన్నాయి. తాజాగా విజయ్?కు బీజేపీ డిప్యూటీ సీఎం ఆఫర్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. పొత్తులో భాగంగా టీవీకేకు 80 సీట్లు ఇవ్వనున్నట్లుగా సమాచారం.



### తుదిదశలో బీజేపీ-- టీవీకే చర్చలు

తమిళనాడు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీ, టీవీకే మధ్య సీట్ల పంపకం చర్చలు తుదిదశకు చేరుకున్నాయని వర్గాలు వెల్లడించాయి. ఈ ఒప్పందం కుదిరితే రాష్ట్ర రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక విజయ్ మాత్రం భవిష్యత్తులో ముఖ్యమంత్రి పదవిని లక్ష్యంగా పెట్టుకున్నారని సమాచారం. ఈ అంశం కూడా ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో ప్రధానంగా ఉన్నట్లు తెలుస్తోంది.

### విజయ్ అభిమాన ఓటు బ్యాంకుపై బీజేపీ దృష్టి

ఎన్?డీఏలోకి విజయ్? పార్టీని తీసుకురావడానికి బీజేపీ పలు మార్గాల్లో ప్రయత్నాలు చేస్తున్నట్లుగా సమాచారం. విజయ్‌తో సంప్రదింపులు కొనసాగించేందుకు ఇతర రాష్ట్రానికి చెందిన ఒక డిప్యూటీ ముఖ్యమంత్రి కూడా మధ్యవర్తిగా పనిచేస్తున్నారని తెలుస్తోంది. తమిళనాడులో విజయ్?కు భారీగానే అభిమానులు ఉన్నాయి. ఇదే ఇప్పుడు బీజేపీకీ కీలకంగా మారవచ్చని పార్టీ వ్యూహకర్తలు భావిస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో కేవలం 2 శాతం ఓట్ల మార్పు కూడా ఫలితాన్ని ప్రభావితం చేయగలదని పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు.

### విజయ్ వర్గంలో ఆందోళన

అయితే ఎన్‌డీఏతో పొత్తుపై విజయ్‌కు దగ్గరగా ఉన్న కొందరు సలహాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. స్వతంత్ర రాజకీయ ప్రత్యామ్నాయంగా ప్రజల ముందుకు వచ్చిన కొత్త పార్టీగా టీవీకే తన ప్రతిష్ఠను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు. ప్రారంభ దశలోనే జాతీయ కూటమిలో చేరితే పార్టీ ఇమేజ్ దెబ్బతినే అవకాశం ఉందని భావిస్తున్నట్లుగా సమాచారం.

### టీవీకే పొత్తు అవకాశం లేదు : అన్నాడీఎంకే చీఫ్

ఇదిలా ఉండగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్? టీవీకేతో పొత్తు కుదుర్చుకునే అవకాశం లేదని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి వెల్లడించారు. టీవీకేతో పొత్తు ఉంటుందని వస్తున్న వార్తలు కేవలం మీడియా ఊహాగానాలేనని తెలిపారు. ఇప్పటి వరకు ఆ పార్టీతో ఎలాంటి చర్చలు జరగలేదని, అలాంటప్పుడు ఎలా పొత్తు ఉంటుందని అన్నారు. ఇప్పటికే ఎన్?డీఏతో పొత్తు ఉండదని టీవీకే స్పష్టం చేసింది. ఈ విషయమై జరుగుతున్న చర్చలు కేవలం ఊహాగానాలు మాత్రమే అని కొట్టిపారేసింది. అయినా పొత్తు సంబంధించిన వార్తలు వస్తూనే ఉండటం గమనార్హం.

### అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు టీవీకే ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించింది. పార్టీకి వచ్చిన దరఖాస్తుల్లో నుంచి సుమారు 60 మందిని విజయ్ ఇంటర్వ్యూ చేసి కొన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులుగా ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. అయితే కూటమి ఏర్పడితే ఆ సీట్లలో కొన్ని మిత్రపక్షాలకు ఇవ్వాల్సి వస్తుందా అనే అంశంపై కూడా జిల్లా నాయకుల అభిప్రాయాలు తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు అన్నాడీఎంకే నేతృత్వంలోని ఎన్?డీప సీట్ల కేటాయింపుపై చర్చలను ఇంకా ప్రారంభించ లేదు. ఇక అధికార డీఎంకే నేతృత్వంలోని కూటమిలో భాగమైన 21 పార్టీలతో సీట్ల కేటాయింపులపై చర్చలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పొత్తులో భాగంగా మిత్రపక్షం కాంగ్రెస్?కు డీఎంకే 28 సీట్లు కేటాయించింది. ప్రస్తుతానికి ఈ ఎన్నికల్లో అధికార డీఎంకే- కాంగ్రెస్, బీజేపీ- అన్నాడీఎంకే కలిసి పోటీ చేస్తున్నాయి. మరి విజయ్? ఒంటరిగా బరిలోకి దిగుతారా లేదా ఎన్?డీఏతో పొత్తు పెట్టుకుంటారా అనేది చూడాల్సి ఉంది.

## మొయినాబాద్ ఫామ్‌హౌస్...

# కాల్పుల కలకలం

### ఆరుగురికి పాజిటివ్ : ఈగల్ ఎస్పీ గిరిధర్

**టి మీడియా, మార్చి 15,మొయినాబాద్:**
మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఫామ్?హౌస్‌లో కాల్పుల ఘటన కలకలం సృష్టించింది. ఇక్కడ డ్రగ్స్ పార్టీ జరుగుతున్నట్టు ఈగల్ టీంకు అందిన సమాచారం మేరకు ఫామ్‌హౌస్‌పై ఈగల్ టీం, ఎస్ఓటీ, లోకల్ పోలీస్‌లు దాడులు నిర్వహించి ఆరుగురికి పాజిటివ్‌గా తేల్చారు. మాజీ శాసనసభ్యుడు పైలట్? రోహిత్?రెడ్డి, ఏపీలోని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్?యాదవ్?తో పాటు రితేశ్?రెడ్డి, కౌశిక్?, నమిత్, ఓం ్ వి, అర్జున్?రెడ్డిలకు పాజిటివ్? వచ్చిందని ఈగల్? ఎస్పీ గిరిధర్? తెలిపారు. నిన్న రాత్రి(శనివారం) నిర్వహించిన ర్యాపిడ్? టెస్ట్?లో ఎంపీ పుట్టామహేశ్?కు నెగిటివ్?, రక్త పరీక్షలో పాజిటివ్? వచ్చినట్లుగా ఎస్పీ పేర్కొన్నారు.



ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సహా ఇతరులకు నిర్వహించిన టెస్ట్?లో వాళ్ళు డ్రగ్స్ తీసుకున్నట్లు





### ఎంపీ పుట్టా మహేశ్‌కు పాజిటివ్

మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్?కేసు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం రేపుతోంది. ముందుగా ఈగల్ ఫోర్స్ నిర్వహించిన డ్రగ్స్ టెస్ట్?లో ఏలూరు ఎంపీ మహేశ్?కు నెగెటివ్ వచ్చిన విషయం వాస్తవమేనని ఈగల్ ఫోర్స్ ఎస్పీ గిరిధర్ రావు అన్నారు అయితే మాజీ తేలిందని ఈ కేసుకు సంబంధించి తదుపరి విచారణలో భాగంగా ఎర్రగడ్డ హాస్పిటల్?లో మరోసారి అందరికీ డ్రగ్స్ పరీక్షలు చేయగా అందులో ఎంపీ మహేశ్?కు పాజిటివ్ వచ్చిందన్నారు. హాస్పిటల్?లో నిర్వహించే డ్రగ్స్ టెస్ట్?ను అధీకృతంగా భావించాల్సి ఉంటుందని దీని ప్రకారం ఎంపీ మహేశ్ డ్రగ్స్ సేవించినట్లుగా నిర్ధారించామని గిరిధర్ తెలిపారు. దీంతో ఇప్పటివరకు ఎంపీ డ్రగ్స్ తీసుకోలేదని ఒక కాంట్రాక్ట్ పనిమీద హైదరాబాద్ వచ్చిన ఆయన కేవలం రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ లో నిర్వహించిన కీలకమైన సమావేశానికి మాత్రమే హాజరయ్యారంటూ వచ్చిన అబద్ధమని తేలిపోయిందన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్?హౌస్?ను పూర్తిగా సీజ్ చేయాలని పోలీసులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. నిన్నటి ఘటనపై సీపీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి ఫామ్ హౌస్?ను సీజ్ చేయాలని

మిగతా 3లో..

## ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల



- ప్రవర్తనా నియమావళి అమల్లోకి

**టీ మీడియా, మార్చి 15,ఢిల్లీ బ్యూరో:** దేశవ్యాప్తంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలను భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. ఆదివారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎన్నికల షెడ్యూల్ వెల్లడించింది. ఈసారి పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, అస్సాం రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో మే 7న.. తమిళనాడులో మే 10న.. అసోంలో మే 20న..కేరళంలో

మిగతా 3లో..

## నేటి నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

### ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం



**టి మీడియా, మార్చి 15,హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 11:45 గంటలకు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ప్రసంగిస్తారు. అనంతరం బీఏసీ సమావేశం నిర్వహిస్తారు. సభ ఎన్ని రోజులు నిర్వహించాలనే అంశంపై బీఏసీలో నిర్ణయం తీసుకుంటారు. ఈ నెల 20వ తేదీన శాసన సభలో, మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరు వరకు బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. బడ్జెట్ సమావేశాలు అత్యంత ముఖ్యమైనవని, ఎక్కువ రోజులు జరగడంతో పాటు ఎక్కువ సమయం పాటు జరుగుతాయని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్?లు పేర్కొన్నారు. సభ లోపల, బయట కూడా ప్రశాంత వాతావరణం ఉంటేనే సమావేశాలు సాఫీగా జరుగుతాయని వారు స్పష్టం చేశారు. అనుకోని సంఘటనలు, అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వానికి, శాసనసభకు మంచి పేరు తీసుకువచ్చేలా పని చేయాలని అధికారులకు, శాసనసభ, మండలి కార్యదర్శులకు సూచించారు. సమావేశాలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర మూడో శాసనసభ ఎనిమిదో సమావేశాలు, తెలంగాణ శాసన మండలి 26వ సమావేశాల నేపథ్యంలో నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఈరోజు శాసనసభ భవనంలోని కమిటీ హాల్?లో సన్నాహక సమావేశం నిర్వహించారు.

### ధర్నాలు, ఆందోళనలు జరగకుండా

సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని శాసనసభ, మండలి కార్యదర్శులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ సూచించారు. ఆయా శాఖలకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యులకు తగిన సమాచారం అందిస్తూ సహకరించాలని స్పష్టం చేశారు. శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరగడానికి పోలీసు శాఖ తరఫున చర్యలు తీసుకోవాలని సూచించారు. సభ జరుగుతున్న

మిగతా 3లో..

# మూడు ముక్కలాట

- పోలీసు దాడులు జరిగిన వెనకాడని నిర్వాహకులు
- బిట్ కాయిన్ పేరిట పేకాట

**టి మీడియా, మార్చి 15,బాన్సువాడ:**
కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ లో దర్జాగా మూడుముక్కలాట నిర్వహణ కొనసాగుతుంది. మూడు పువ్వులు ఆరు కాయలుగా నిర్వాహకులు ప్రత్యేక సిబ్బంది ద్వారా పేకాటనిర్వాహన నిర్వహిస్తూ భారీగా డబ్బులు దండుకుంటున్నారు. పేకాట ఆడే వారిని స్వయంగా తమ వాహనాల్లో తీసుకువెళ్లి పేకాట నిర్వాణ జరిగే స్థలంలో అన్ని సకల సౌకర్యాలు కల్పిస్తూ ధనార్జన దేంగా నిర్వాహకులు పోటీ పడడం గమనార్హం.అంతేకాదు పేకాట ఆడేవారికి భోజన సదుపాయం మందు చిందు అన్ని సకల సౌకర్యాలు కల్పిస్తూ జోరుగా పేకాటను నిర్వహిస్తున్నారు. బాన్సువాడ డివిజన్లోని జుక్కల్ మద్నూర్, పెద్దవడబ్గుల్ బిచ్కుంద పిట్లం నిజాంసాగర్ మహమ్మద్ నగర్ ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట్ బీర్కూర్ నర్సిల్లబాద్ కోటగిరి వర్ని మోస్ర చందూర్, రుద్రూర్ మండలాల్లో ప్రతినిత్యం ఏదో ఒకచోట పేకాట నిర్వహణ జరుగుతూనే ఉంటుంది. గతంలో రుద్రూర్ మండలంలో అటవీ ప్రాంతంలో జోరుగా పేకాట నిర్వాహన జరిగి ప్రత్యేక పోలీస్ బృందాల దాడులు చేపట్టి పేకాటపై ఉక్కు పాదం మోపారు. ఇప్పటికీ తిరిగి ఎదెచ్చగానే పేకాట నిర్వాహన కొనసాగుతుంది.అలాగే వర్ని మండల కేంద్రంలోని నిజాంసాగర్ ప్రధాన కాలువ పక్కనే అటవీ ప్రాంతంలో బిట్ కాయిన్స్ రూపంలో పేకాట నిర్వహణ జోరుగా సాగుతున్న ఆ వైపు పోలీసులు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు ఉన్నాయి. పేకాటతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని అలాంటి సంఘటనలు జరగకుండా పేకాటన నివారించాలని కొలువురు కోరుతున్నారు. అదేవిధంగా బాన్సువాడ పట్టణంలో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా పేకాట జోరుగానే సాగుతుందని చెప్పుకోవచ్చు గత కొన్ని నెలల క్రితం బాన్సువాడ పట్టణంలోని కల్కి చెరువు పార్కు వద్ద ఓ గదిలో బడా వ్యాపారులు పేకాట ఆడుతూ దొరకడం జరిగింది.గత కొన్ని నెలల క్రితం బాన్సువాడలో బడా వ్యాపారస్తులు పేకాటాడుతూ ప్రత్యేక పోలీస్ బృందానికి దొరకడం జరిగింది. జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ మండలం మదన్ హిప్పర్గా పెద్ద శక్కర్గ గ్రామాలలో మొత్తం 24 మంది పేకాట ఆడుతూ దొరకడం జరిగింది. వారి వద్ద నుండి 34 నగదు 19 సెల్ ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉంటే మరోవైపు పేకాట నిర్వాహకులు అడ్డాలను మార్చారు ప్రస్తుతం బాన్సువాడ డివిజన్ లో అటవీ ప్రాంతాలు ఫంక్షన్ హాలు లాడ్జిలు రైస్ మిల్లల్లో జోరుగా పేకాట ఆడుతున్న రనే సమాచారం. దీనిపై పోలీసులు ఉక్కు పాదం మోపాలని పేకాటడే కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



**లాడ్జిలు, రైస్ మిల్స్ ఫంక్షన్ హాల్ అడ్డాలు**
బాన్సువాడ డివిజన్ లో పేకాట నిర్వాహకులు అడ్డాలను మార్చారు. ప్రస్తుతం పోలీసులు ప్రత్యేక బృందాలు పేకాట నిర్వాణపై ఉక్కు పాదం మోపడంతో నిర్వాహకులు అలర్ట్ అయినారు. ఇప్పుడు అటవీ ప్రాంతాలు లాడ్జిలు రైస్ మిల్స్ ఫంక్షన్ హాల్ లోని గదుల్లోనే జోరుగా పేకాట నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉంటే పేకాట ఆడే ఆటగాళ్లను అటవీ ప్రాంతంలో తీసుకెళ్లేందుకు ప్రత్యేక వాహనాల ద్వారా వారిని తీసుకువెళ్లి అక్కడే అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారు.కేటి రూపంలో నిర్వాహకులు డబ్బులను వసూలు చేసి వారికి భోజనం మందు ఇతర సౌకర్యాలను కల్పిస్తూ పేకాటను జోరుగానే సాగిస్తున్నారు. అంతేకాకుండా ముందుగానే పేకాట నిర్వాహకులు ఆటగాళ్లతో మాట్లాడి ఎవరికీ అనుమానం రాకుండా ద్విచక్ర వాహనాలపై పేకాట ఆడే స్థలంలోకి తీసుకువెళ్లి నిర్వాణ కొనసాగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అంతే కాకుండా పేకాట నిర్వాహకులు ధనార్ధమే ధ్యేయంగా కొంతమంది పోలీస్ సిబ్బందికి ముడుపులు చెల్లిస్తూ ఈ నిర్వాహ కొనసాగిస్తున్నారని ఆరోపణలు కూడా వినపడుతున్నాయి.పోలీసులు ఇన్ని దాడులు చేపట్టిన పేకాట మాత్రం ఆగడం లేదు. నిర్వాహకులే పక్కా ప్రణాళికతో పేకాటన కొనసాగిస్తున్నారూ.బాన్సువాడ డివిజన్లో ఎక్కడ చూసినా అటవీ ప్రాంతాలనే అడ్డాలుగా మారుస్తున్నారు. ఇప్పటికైనా అటవీ ప్రాంతాల్లో రైస్ మిల్స్ లాడ్జిలు ఫంక్షన్ హాల్లో పూర్తిగా నిఘా పెడితే భారీగానే బడా వ్యాపారవేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు,బడా నాయకులు దొరకడం ఖాయమని పలువురు చర్చించుకోవడం విశేషం.

**పోలీసులు దాడులు చేసిన ఆగని పేకాట**
జిల్లా ఎస్పీ ఆదేశానుసారం గతంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ పోలీసులు పేకాట నిర్వాణపై దాడులు చేపట్టి వేల సంఖ్యలో నగదు వందల సంఖ్యలో ఆటగాళ్లను సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్న ఘటనలు ఉన్నాయి. అయినప్పటికీ పేకాట నిర్వాహకులు తమ అడ్డాలను మారుస్తూ ఎదెచ్చగానే పేకాట నిర్వాహ చేపడుతున్నట్లు ఆరోపణలు కూడా వెలువెత్తుతున్నాయి. అదేవిధంగా మరికొంతమంది కొంతమంది లోకల్ పోలీస్ సిబ్బందితో సంబంధాలు పెట్టుకుని పేకాట నిర్వహణకు కృషి చేస్తున్నట్లు కూడా విమర్శలు ఉన్నాయి.పోలీసులు ఎన్ని దాడులు చేపట్టిన పేకాటనిర్వాకులు అడ్డాలు మారుస్తున్నారు. తప్ప పేకాటను పూర్తిగా నిషేదించాడకపోవడం చాలా విమర్శలు వినబడుతున్నాయి. పేకాట ఆడే వారిలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు బడా వ్యాపారవేత్తలు ప్రతిరోజు పేకాట ఆడుతూ లక్షలు వేచించడం జరుగుతుందని సమాచారం. ఇప్పటికైనా పేకాట నిర్వాహకులపై ప్రత్యేక నిగా పెట్టి బాన్సువాడ డివిజన్ లో పేకాటను పూర్తిస్థాయిలో నిషేధించే విధంగా పోలీసులు ప్రత్యేక బృందాలు చర్యలు తీసుకోవాలని పేకాట ఆటగాళ్ల కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



## జూబ్లీ హిల్స్‌లో నేపాలీ దంపతులు చోరీ

**టి మీడియా, మార్చి 15,హైదరాబాద్:**
జూబ్లీహిల్స్‌లో నేపాలీ గ్యాంగ్ భారీ చోరీ పాల్పడింది. జూబ్లీహిల్స్‌లోని తమ పని చేస్తున్న యజమానుల ఇంట్లోన ఓ నేపాలీ దంపతులు రూ. 2 కోట్ల విలువైన ఆభరణాలను, ఇతర విలువైన వస్తువులను దొంగిలించారు. ప్రముఖ వ్యాపారవేత్త అనిరుధ్ రెడ్డి, ఆయన భార్య జూబ్లీహిల్స్ రోడ్ నం. 25లో నివసిస్తున్నారు. గత 45 రోజుల క్రితమే నేపాలీ దంపతులను తమ ఇంట్లో పనివారిగా నియమించుకున్నారు. తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ, ఆ దంపతులు ఇంటి యజమానుల నమ్మకాన్ని చూరగొన్నారు. శనివారం రాత్రి అనిరుధ్ రెడ్డి, ఆయన భార్య నిద్రిస్తున్న సమయంలో, ఆ నేపాలీ దంపతులు లాకర్‌ను పగులగొట్టి, 8 డైమండ్ నెక్లెస్లు, బంగారు ఆభరణాలు, 10 రోలెక్స్ వాచీలను దోచుకుని పరారయ్యారు.ఆదివారం ఉదయం లాకర్ తెరిచి ఉండటాన్ని గమనించిన ఆ దంపతులు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఘటన స్థలానికి చేసుకున్న పోలీసులు కీలక ఆధారాలను సేకరించేందుకు సీసీటీవీ కెమెరా దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఆ నేపాలీ జాతీయులకు సంబంధించిన సమాచారాన్ని నగర శివారు ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లకు పంపించారు. పనిమనుషులు లేదా గృహ సహాయకులను పనిలో చేర్చుకునే ముందు, వారి ఆధార్ కార్డులను తప్పక సరిచూసుకోవాలని పోలీసులు యజమానులకు సూచించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు ప్రారంభించారు.

## యాదాద్రి జిల్లాలో దారుణం..

- కుటుంబ కలహాలతో కుమార్తె బలి



**టి మీడియా, మార్చి 15,యాదాద్రి భువనగిరి:**
యాదాద్రి భువనగిరి జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. కుటుంబ కలహాలతో కుమార్తె, కుమారుడిని కత్తితో పొడిచి, తల్లి ఆత్మహత్యకు యత్నించిన ఘటన భువనగిరి మండలం, తొక్కాపురం గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. పలీసుల కథనం ప్రకారం... బీబీనగర్ మండలం జైనపల్లికి చెందిన బెజ్జంకి నరేంద్ర రెడ్డి, నీలిమ భార్యాభర్తలు. వీరికి కుమార్తె కృతిరెడ్డి(14), కుమారుడు అశాంత్ రెడ్డి(11) ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత కొన్నిరోజుల నుంచి భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో తల్లి నీలిమ తన ఇద్దరు పిల్లలను తీసుకొని తక్కుపురంలోని తల్లి ఇంటికి వచ్చింది. ఆదివారం తెల్లవారుజామున ఇద్దరు పిల్లలపై కత్తితో దాడి చేసి గొంతుకోసి అనంతరం ఆమె తమ ఇంటి పైకప్పుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు యత్నించింది. ఈ దాడి కుమార్తె కృతి అక్కడికక్కడే మరణించగా, కుమారుడు అంశాత్ రెడ్డి గాయాలతో తప్పించుకొని కేకలు వేశాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు అక్కడికి చేరుకొని గాయాలపాలైన ఆమె కుమారుడని, తల్లిని హుటాహుటిన భువనగిరిలోని ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం నీలిమ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకొని కృతిరెడ్డి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని శవ పరీక్ష నిమిత్తం మార్చురికి తరలించారు. నీలిమ మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతోందని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

- పాల్గొన్న రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి



**టీ మీడియా, మార్చి 15, వనపర్తి బ్యూరో :**
పెద్దగూడెం గ్రామంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా వాలంటీర్స్ అందరు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అయిన శివసేన రెడ్డిని ఆహ్వానించడం జరిగింది. అదివారం తో వారు నాలుగు రోజులుగా గ్రామంలో చేపట్టిన కార్యక్రమాల గురించి వాలంటీర్స్ ని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా స్వచ్ఛభారత్, మొక్కలు నాటడం, డ్రైనేజీ సిస్టం, ఇంటి చుట్టుపక్కల పాటించాల్సిన శుభ్రత పైన ప్రజల్లో అవగాహన కల్పించాలి అని వాలంటీర్లు కోరడం జరిగింది. అంతేకాకుండా బస్టాండ్, శివాలయం ఏరియాలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలోని వీధుల్లో పరిశుభ్రత ఆరోగ్యం అనే నినాదంతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పోతరాజు శ్రీనివాస్, డాక్టర్ జి సుష్మ , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొనడం జరిగింది. భోజనం అనంతరం కళాశాల లెక్చరర్స్ బృందం చేత విద్యార్థులు సమాజం అనే అంశంపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ పుష్ప. భాస్కర్ గౌడ్, రాహుల్, యాదగిరి తదితర లెక్చరర్స్ పాల్గొని విద్యార్థులను కార్యోన్ముఖులను చేశారు.

## నివాళులు అర్పించిన అసోసియేషన్ సభ్యులు

**టీ మీడియా, మార్చి 15, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణం డబల్ బెడ్రూమ్ కాలనీకి చెందిన ముగ్గుల శివ శనివారం చనిపోవడం జరిగింది. వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ అదివారం అంతిమ కార్యక్రమంలో భాగంగా పూలమాల వేసి సంతాపం తెలియజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో డబల్ బెడ్రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొండోజు రాఘవాచారి , ప్రధాన కార్యదర్శి వజ్రాల రమేష్, కోశాధికారి చంద్రమౌళి, కార్యవర్గ సభ్యుడు నరేష్ పాల్గొనడం జరిగింది.



## అభివృద్ధి గురించి పట్టించుకోని మంత్రి వాకిటి శ్రీహరి

- కక్ష రాజకీయాలు చేస్తున్నా మరో జిల్లా మంత్రి
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**టి మీడియా, మార్చి 15, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా అభివృద్ధి గురించి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి గురించి పట్టించుకోని మంత్రి ఒకరు అయితే అభివృద్ధి మరిచి కక్ష రాజకీయాలు చేస్తున్నా మరో జిల్లా మంత్రిఅని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అరోపించారు. అదివారం తన స్వగృహంలో పలు సమస్యలపై పత్రికా సమావేశంనిర్వహించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. నియోజక వర్గంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రికి లేఖ ద్వారా వివరించారు. సి.ఎం.ప్రకటనలు హాస్యాస్పదంగా ఉన్నాయి . రైతులు రైతు భరోసాపైఆశలు వదులుకున్నారు.న్యాయస్థానాలు పలుమార్లు ప్రైవేటువారికి అనుకూలంగా తీర్పువచ్చింది. నిజానిజాలు తెలుసుకోకుండా ప్రజలను మభ్యపెట్టి రాజకీయ లబ్ధికి వాడుకున్నారు.నెల రోజులలో సంత స్థలం మొత్తం అధీనంలోకి తీసుకు వస్తామన్న నాయకులు నేటికి మాట నిలుపోలేకపోవడం వారి అసమర్థత ప్రజలు కూడా ఇది గమనించాలి.యజమానులకు ఎటువంటి హక్కు లేదని ప్రచారం చేసిన వాళ్లు నేడు యజమానులకు రింగు రోడ్డు వద్ద ప్రత్యామ్నాయ స్థలం ఇప్పించి లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తున్న విషయం నిజం కాదా అని నిరంజన్ రెడ్డి విమర్శించారు.ఈ సమావేశములో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, నందిమల్ల.అశోక్, లక్ష్మా రెడ్డి,ఎద్దుల.కరుణశ్రీ, కృష్ణా నాయక్, రఘుపతి రెడ్డి,భీమన్న, కర్రెస్వామి, తిరుపతయ్య ,మాణిక్యం, పెద్దింటి. వెంకటేష్,దిలీప్ రెడ్డి,శివ రామ్ రెడ్డి,గౌడ్ నాయక్, రాజశేఖర్, సూర్యవంశం. గిరి,చంద్రశేఖర్, చిట్యాల.రాము, తోట.శ్రీను ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**టీ మీడియా, మార్చి 15 ,పెబ్బేరు:**
ఆదివారం పెబ్బేరు మండలంలోని యాపర్ల గ్రామంలో ఆదివారం రోజు జనని హాస్పిటల్ డాక్టర్ జయచంద్రా రెడ్డి(చిన్న పిల్లల వ్యాధి నిపుణులు) డాక్టర్ ప్రియాంకా రెడ్డి (స్త్రీ వ్యాధి నిపుణురాలు)చే యాపర్ల గ్రామ సర్పంచ్ కారెడ్డి స్వరాజ్య బాబు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఇట్టి శిబిరంలో చిన్న పిల్లల సంబంధించిన సమస్యలకు గర్భిణీస్త్రీలకు స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు చూసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఇట్టి శిబిరాన్నీ గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకునీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనీ డాక్టర్లకు సర్పంచ్ కు ధన్యవాదాలు తెలిపారు.

## వంటగ్యాస్‌కు ప్రత్యామ్నాయంగా 'పిల్లెట్స్'

- పత్తికట్టెలతో తయారు



**టి మీడియా, మార్చి 15, ఆదిలాబాద్:**
మధ్యప్రాచ్యంలో యుద్ధ ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కమర్షియల్ వంటగ్యాస్?కు కొరత పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిచిపోవడంతో చాలా చోట్ల రెస్టారెంట్లు, హోటళ్లు, హాస్టళ్లు మూతపడే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికిప్పుడు గ్యాస్ కాకుండా కట్టెల పొయ్యికు వెళ్లాలనుకున్న అది అంత ఈజీ కాదు. రెస్టారెంట్లలో విద్యుత్?తో వంట చాలా కష్టం. అయితే గ్యాస్ సమస్యకు విరుగుడుగా, విద్యుత్ సమస్య లేకుండా కట్టెల బాధ లేకుండా ఆదిలాబాద్?లో ఓ పర్యావరణ వేత్త పత్తికట్టెతో పిల్లెట్స్ రూపొందించాడు. అసలింతకీ పిల్లెట్స్?ను ఎలా తయారు చేస్తున్నారు? వాటిని గ్యాస్?కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చా? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**బయో ఫ్యూయల్ బ్రిక్? పరిశ్రమ ఏర్పాటు చేసి**
తెలంగాణ లో పత్తిపంటను విస్తృతంగా సాగుచేస్తున్నారు. ఎకరం భూమిలో సగటున టన్ను పత్తి కట్టె వస్తుంది. అయితే చాలా మంది రైతులు దీనిని పొలంలో కుప్పగా వేసి మండిస్తుంటారు. దీనివల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుంది. కానీ ఆదిలాబాద్? జిల్లాకు చెందిన సునీల్? శర్మ అనే వ్యక్తి మాత్రం వినూత్నంగా ఆలోచించారు. బయో ఫ్యూయల్ బ్రిక్ పరిశ్రమను ఏర్పాటు చేశారు. స్థానిక రైతుల నుంచి పత్తికట్టెలను సేకరించి దానిని యంత్రం సాయంతో బ్రికెట్?, పిల్లెట్స్?గా మార్చి విక్రయిస్తున్నారు. వీటిని డెయిరీ, ఫార్మసీ కంపెనీలు కొనుగోలు చేస్తుంటాయి. కానీ ప్రస్తుతం పలుచోట్ల గ్యాస్? సిలిండర్ల కొరత ఏర్పడటంతో గ్యాస్?ను ఎక్కువగా వినియోగించే రెస్టారెంట్ల ఓనర్లు పలువురు వచ్చి వీటి గురించి తెలుసుకుంటున్నారు.

**పర్యావరణహితం**
వంటగ్యాస్‌కు బదులుగా ఈ పిల్లెట్స్?, బ్రికెట్?లను ఉపయోగించడం వల్ల పర్యావరణ పరిరక్షణకూ మేలు కలుగుతుందని చెబుతున్నారు. దీనికి అయ్యే ఖర్చుకూడా తక్కువేనని సునీల్ ?శర్మ తెలిపారు. ఓ వంటగ్యాస్? సిలిండర్?కు అయ్యే ఖర్చుతో పోల్చుకుంటే అతి తక్కువ ధరకే అందుబాటులోకి వస్తుందని వివరిస్తున్నారు. తాను తయారు చేసిన ఒక టన్ను బ్రికెట్?లు సుమారు 40 గ్యాస్? సిలిండర్?లకు సమానమని వివరిస్తున్నారు. వీటి ధర ప్రస్తుతం కిలో రూ.8 నుంచి రూ.10 ఉందని, అదే పిల్లెట్స్? అయితే కిలో రూ.10-12 ఉందని వివరిస్తున్నారు.

**అందుబాటు ధరల్లోనే స్టౌలు**
పత్తిపంట కట్టెలతో తయారు చేసిన ఈ బ్రికెట్స్, పిల్లెట్స్ ఉపయోగించి ఇళ్లల్లో వంట చేసుకునేందుకు వీలుగా స్టౌలు కూడా అందుబాటులో ఉన్నాయి. అవసరానికి అనుగుణంగా చిన్న కుటుంబానికి అయితే పదిహేను వందల నుంచి మూడు వేల లోపు ధరతో మార్కెట్‌లో లభిస్తాయి. రెస్టారెంట్లు, హాస్టళ్లకు అనుకూలంగా ఉండే వాణిజ్య బయోమాస్ స్టౌలు ఉన్నాయని తెలిపారు. వీటి ధర రూ.8 వేల నుంచి రూ.25 వేల వరకు ఉంటుందన్నారు. కట్టెల పొయ్యి తరహాలోనే వీటిని వాడుకోవాలి. మహారాష్ట్ర, రాజస్థాన్?, మధ్యప్రదేశ్, గుజరాత్? తదితర ప్రాంతాల్లో వీటి వాడకం అధికంగా ఉంది.

## బోడేపూడి వైద్య శిబిరం విజయవంతం

- వేసవిలో బీపీ, షుగర్ పేషెంట్లు జాగ్రత్త
- డాక్టర్ చీకటి భారవి, పిల్లలమర్రి సుబ్బారావు

**టి మీడియా, మార్చి 15,వైరా :**
బోడేపూడి కళానిలయం ఆద్వర్యంలో ప్రతి నెల మూడవ ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వేంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే వైద్య శిబిరాన్ని ఆదివారం 129వ నెల విజయవంతంగా నిర్వహించారు. బోడేపూడి వైద్య శిబిరం ద్వారా గత 11 సంవత్సరాలుగా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను 100 రూపాయలకు అందిస్తున్నారు. ఆదివారం వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. గత 11 సంవత్సరాలుగా బోడేపూడి వైద్య శిబిరం డాక్టర్ల బృందం ప్రతి నెలా క్రమం తప్పకుండా హాజరు కావడం, ఉదయం 6 గంటల నుండే వాలంటీర్లు నిబద్ధతతో పని చేయటం వల్ల విజయవంతంగా ముందుకు సాగుతూ వేలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి రోజూ వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించ వచ్చునని అన్నారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో బీపి, సుగర్,గుండె, ఇతర అనారోగ్య లక్షణాలు ఉన్నవారు జాగర్తగా ఉండాలని తెలిపారు. వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,



ఎట్టిపరిస్థితుల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు బయట ఎక్కువగా తిరగవద్దని, రోజువారీగా తగినన్ని చల్లని మంచినీరు ఎక్కువగా తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి కళా నిలయం కార్యదర్శి బొంతు రాంబాబు, వైద్య శిబిరం బాధ్యులు భూక్యా వీరభద్రం, సుంకర సుధాకర్, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, బొంతు సమత, మాదినేని రజిని, ఐలూరి శ్రీనివాసరెడ్డి మల్లెంపాటి ప్రసాదరావు, హరి వేంకటేశ్వరరావు, పూనాటి సూరయ్య, మందడపు నాగేశ్వరావు, సామినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి జూపల్లి



**టి మీడియా, మార్చి 15,కొల్లాపూర్:**
గ్రామాల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర అబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దమారు గ్రామంలో ఆదివారం ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో చేపట్టనున్న రూ.21 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలన్నదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. గ్రామాల్లో అంతర్గత రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గతంలో పెండింగ్‌లో ఉన్న పనులను దశలవారీగా పూర్తి చేస్తూ గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామని చెప్పారు.పనుల అమలులో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు. పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ.. పూర్తి చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీఎస్సి ఆధ్వర్యంలో కాన్సీరామ్ జయంతి

- హాజరైనడా" సతీష్ యాదవ్



**టీ మీడియా, మార్చి 15, వనపర్తి బ్యూరో :**
బీసీఎస్సిఎస్టీ జాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాన్సీరామ్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్అదివారం అంబేద్కర్ చౌక్ లో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎస్సీ ఎస్టీ బీసీ జాక్ ఆధ్వర్యంలో కాన్సిరాం 92వ జయంతినీ ఏర్పాటు చేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో బహుజనులకు ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధ్యుడు అయితే తరువాతి తరంలో కాన్సిరాం బాటలు వేశారని, పిలుపునిచ్చారు. అంతకుముందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు డా" సతీష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ చీర్ల చందర్, గట్టయ్య, కొత్త గొల్ల శంకర్ తదితరులు పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అశోక్, గట్టయ్య, కురుమన్న, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు,నాయకులు కొత్తగొల్ల శంకర్, జి.టి శ్యామ్, రాజనగరం రామస్వామి, బలరాం, శివ, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన మాజీ ఎంపీ



**టీ మీడియా, మార్చి 15, వనపర్తి బ్యూరో :**
బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆకస్మికంగా మృతి చెందిన మాజీ సింగల్ విండో అధ్యక్షులు, అమ్మపల్లి మాజీ సర్పంచ్ విట్టా శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. అమ్మపల్లిలోని వారి నివాసానికి చేరుకున్న ఆయన, మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం శ్రీనివాసరెడ్డి భార్యాపిల్లలతో మాట్లాడి, వారిని ఓదార్చారు. శ్రీనివాసరెడ్డి మరణం గ్రామానికి, పార్టీకి పెద్ద నష్టం. కుటుంబ సభ్యులు గుండె నిబ్బరంతో ఉండాలి, పార్టీ మీకు అన్ని విధాలా అండగా ఉంటుంది" అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ పరామర్శలో మాజీ సర్పంచ్ పోతులపల్లి యాదయ్య సాగర్, కొత్తకోట బాలయ్య నాయుడు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## బాధితులను పరామర్శించిన వెంకటేష్



**టీ మీడియా, మార్చి 15, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణం 21వ వార్డుకు చెందిన మున్సిపల్ కార్మికురాలు గౌర్ల అలివేలమ్మ కు బైక్ యాక్సిడెంట్ కావడం జరిగింది విషయం తెలుసుకున్న 21వ వార్డు నాయకులు వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ సుధా నర్సింగ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గౌర్ల అలివేలమ్మని పరామర్శించడం జరిగింది గౌర్ల అలివేలమ్మకు రెండు చేతులు ఫ్యాక్చర్ కావడం జరిగింది వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వారికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది. అదే విధంగా21వ వార్డుకు చెందిన గంధం రవికుమార్ కి బైక్ పైనుంచి కింద పడి కాలు ప్యాక్చర్ కావడం జరిగింది విషయం తెలుసుకున్న 21వ వార్డు నాయకులు వనపర్తి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గంధం రవికుమార్ ని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వారు త్వరగా కోలుకోవాలని వారికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది.

## గృహ ప్రవేశంలో మున్సిపల్ చైర్మన్

**టీ మీడియా మార్చి 15 పెబ్బేరు**
ఆదివారం పెబ్బేరు పట్టణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారమవుతోందని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు పట్టణంలోని 9వ వార్డులో నూతనంగా నిర్మించిన తెలుగు వెంకట్ స్వామి బాలీశ్వరమ్మ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్కి సుశీల మీనా తో కలిసి ఇంటి యజమానికి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రజా వైద్యులు డాక్టర్ రాఘవులు మృతి

## భౌతికకాయాన్ని వైద్య కళాశాలకు అప్పగింత



**టీ మీడియా,మార్చి15,సింగరేణి(కారేపల్లి):** ప్రముఖ ప్రజా వైద్యులు కారేపల్లికి చెందిన డాక్టర్ సామినేని రాఘవులు(85) ఆదివారం కన్నుమూశారు. ఇటీవల అనారోగ్యనికి గురైన డాక్టర్ రాఘవులు ఖమ్మం లోని ఓ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఆదివారం పరిస్థితి విషమించి ఆయన మృతి చెందారు. కామేపల్లి మండలం ఊట్కూరు లో జన్మించిన డాక్టర్ రాఘవులు ఎంబిబిఎస్ చదివారు. ఆదర్శభావాలున్న ఆయన ఏజెన్సీలో పేద ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు కారేపల్లి లో ఆయన తండ్రి సామినేని పిచ్చయ్య మెమోరియల్ పేరుతో ప్రజా వైద్యశాలను ఏర్పాటు చేసి కారేపల్లి, కామేపల్లి మండలాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. డాక్టర్ సామినేని రాఘవులు హస్తవాసీ మంచిదని, అనవసరమైన మందులు రోగులకు సిఫార్సు చేయరని నమ్మకం ఉండటంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వైద్యం కోసం కారేపల్లి కి వస్తుంటారు. డాక్టర్ రాఘవులు కు భార్య సీతామహాలక్ష్మి, ముగ్గురు కుమార్తె లు, ఒక కుమారుడు ఉన్నారు.ఆయన కోరిక మేరకు భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు వైద్య కళాశాలకు అప్పగించారు. ఆదర్శవాది అయిన డాక్టర్ సామినేని రాఘవులు పేద విద్యార్థుల ఉన్నత చదువులకు సాయం అందిస్తున్నారు. పేద విద్యార్థులను ప్రోత్సాహించానికి ఇంటర్, పదోతరగతి లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారం అందించిన దాతృత్వాన్ని చాటే వారు. డాక్టర్ రాఘవులు మృతి తీరని లోటు. ఆయన మృతదేహానికి వివిధ పార్టీ ల నేతలు, పలువురు సంతాపం తెలిపారు.






## పారిశుధ్య కార్మికులకి వైద్య శిబిరం



**టి మీడియా, మార్చి 15 ఖమ్మం రూరల్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపారిశుధ్య కార్యక్రమాల ముగింపు రోజున ఏదులాపురం మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకి వైద్య శిబిరంఏదిలాపురం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద నిర్వహించనైనది. పారిశుధ్య కార్మికులకి ఇటువంటి వైద్య శిబిరం లు ఏర్పాటు చెయ్యడం మంచి సేవ కార్యక్రమం అని ఏదులాపురం మున్సిపాలిటీ లో మరెన్నో మంచి సేవ కార్యక్రమంలు ఏర్పాటుచేస్తామని వైస్ చైర్ పర్సన్ తమ్మినేని నవీన్ అన్నారు వారితో పాటు ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్లు దివ్య ,మహేష్ , ప్రసాద్ , దండి రంగారావు , శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు అంతే కాకుండా మెడికల్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి , వైద్య సిబ్బంది, మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ పిల్లి శ్రీనివాస్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎండి ఫరీద్ ,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. ఈ సేవ కార్యక్రమం నీ ఉద్దేశించి కౌన్సిలర్ల అందరూ సంతోషం వ్యక్తం చేసినారు.

## పంచాంగం ఆవిష్కరించిన రావుల



**టీ మీడియా, మార్చి 15, వనపర్తి బ్యూరో :** కొత్త తెలుగు సంవత్సరం శ్రీ పరాభవ కోసం రూపొందించిన పంచాంగాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు కురవాలని,పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలుగు ఉగాది పండుగ షడ్రుచుల సమ్మేళనమని కష్ట సుఖాలను సమానంగా భావించాలని చంద్ర శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈనాటి కార్యక్రమంలో సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్, కందూరు నారాయణ రెడ్డి,బైరోజు చంద్ర శేఖర్, బండారు శ్రీనివాస్,దేశి రాములు యాదవ్,సి.కిరణ్ కుమార్ , గంధం నాగరాజు,విజయ్,డా.కంటే నిరంజనయ్య,డా. ఎన్.నరసింహ శర్మ,బుజ్జిబాబు, ప్రవీణ్ కుమార్,నందిమల్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## చెడు దారి పట్టించే లక్ష్యంగా బీఆర్ఎస్

- యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య



**టీ మీడియా, మార్చి 15, వనపర్తి బ్యూరో :**

రంగారెడ్డి జిల్లా మొహాయినాబాద్ లో తాండూరు మాజీ ఎంమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఫాహౌజ్ లో డ్రగ్స్ తీసుకుంటున్న దృశ్యాలు యావత్తు తెలంగాణ ప్రజలని కలకలం రేపిందని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య ఆరోపించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేపట్టిన డ్రగ్స్ నిర్మూలన రహిత రాష్ట్రంగా చేస్తున్న డ్రైవ్ లో భాగంగా పెద్ద ఎత్తున్న డ్రగ్స బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఫాహౌజ్ లో దొరకడం చాలా విడ్డురం..తెలంగాణ రాష్టంలో డ్రగ్స్, మాదక ద్రవ్యలను నిర్మూలించి యువతను సరైన మార్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క మొదటి లక్ష్యం.అంతే కాదు ఈ డ్రగ్స్ వ్యవహారంలో ఎంతటీ వారైన సరే వదిలే ప్రసక్తి లేదని, తెలంగాణ రాష్ట్రనికి డ్రగ్స్ కి రుచి చూపి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న బీఆర్ఎస్ పార్టీ, కేటీర్ వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య,వారితో పాటు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ వికాస్, వాకిటి కిరణ్, బన్నీ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణంకు ఎమ్మెల్యే వ్యక్తిగత నిధులు



**టీ మీడియా ,మార్చి 15 ,పెబ్బేరు :**

ఆదివారం పెబ్బేరు మండలం తోమాలపల్లి ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి ఎమ్మెల్యే తన ఉదారతను చాటుకున్నారు ఆలయ పునర్నిర్మాణ పనుల కోసం తన వ్యక్తిగత నిధుల నుంచి రూ 2 లక్షల నగదును తక్షణమే ఆంజనేయ ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు ఎమ్మెల్యే స్పందించి విరాళం అందజేయడం ఆనందంగా ఉందని కమిటి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జి అశోక్ కుమార్ సర్పంచ్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ గ్రామ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రంగన్న యాదవ్ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



## పారిశుధ్య కార్మికులకు సన్మానం

**టీ మీడియా, మార్చి 15, ముదిగొండ**

ప్రజల ఆరోగ్యం, పల్లెలు, పట్టణాల అభివృద్ధి, గ్రామాల పరిశుభ్రత అన్నీ పారిశుధ్య కార్మికుల కష్టం పైనే ఆధారపడి ఉంటాయి అని, పౌరసమాజానికి వారు చేసే సేవలు ఎంతో అమూల్యమైనవి అందుకే నిజమైన ప్రజా సేవకుడు పారిశుధ్య కార్మికులేని సర్పంచ్ కందుల బాలచందర్ అభిప్రాయపడ్డారు. 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల సంక్షేమం కోసం పలు సంక్షేమ చర్యలు చేపట్టారు. అందులో భాగంగా మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య పనులను సమర్థవంతంగా నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బందిని గుమస్త బంక నాగరాజు, కత్తుల రమేష్, బంక నాగరాజు, బంక ప్రసాద్‌ని సర్పంచ్ కందుల బాలచందర్, ఉపసర్పంచ్ రాయల శ్రీనివాస్‌రావు, వార్డు మెంబర్లు బెజవాడ వంశీ, బాస వెంకటేశ్వర్లు, బంక విజయ్, షేక్ ఖాసీం, గంట మయూరి, బంక భవాని శాలువా కప్పి సన్మానించారు.

## సబ్బులు నూనెలు పంపిణీ చేసిన వైస్ చైర్మన్

**టీ మీడియా, మార్చి 15, పెబ్బేరు:**



ఆదివారం పెబ్బేరు పట్టణాన్ని స్వచ్ఛ భారత్'లో ముందుంచేందుకు కార్మికులు పడుతున్న శ్రమ వెలకట్టలేనిదని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం తరపున కేటాయించిన సబ్బులు నూనెలను వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి కౌన్సిలర్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వార్డు కౌన్సిలర్ లు పారిశుధ్య కార్మికులు పాల్గొనడం జరిగింది.

## శుభకార్యాలలో పాల్గొన్న జి చిన్నా రెడ్డి

**టీ మీడియా, మార్చి 15 ,పెబ్బేరు:**



ఆదివారం పలు శుభకార్యాల్లో పాల్గొన్న డా జి చిన్నా రెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు. పెబ్బేరు మండలంలోని ఈర్లదిన్నె గ్రామానికి చెందిన జగదీష్ మానస ల వివాహానికి హాజరై ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది . శ్రీరంగాపురం మండలం శేరుపల్లి గ్రామానికి చెందిన వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించడం తాటిపాముల గ్రామానికి చెందిన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది టీపీసీసీ కార్యదర్శి నందిమల్ల యాదయ్య మాజీ డిసిసి అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ శ్రీరంగాపురం మండల అధ్యక్షులు రాములు యాదవ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎల్లస్వామి తోమాలపల్లి కృపాకర్ రెడ్డి శేరుపల్లి వెంకటేష్ సాగర్ జానంపేట మహేశ్వర్ రెడ్డి అయ్యవారిపల్లి సర్పంచ్ కురుమూర్తి సాగర్ పాతపల్లి చంద్రశేఖర్ రాజు నాయక్ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ సిరివట్టి సురేష్ రాంజీ ఎంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పక్కనే ఇటుక బట్టీలు

- ఇష్ట రాజ్యాంగ వ్యాపారం
- కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు



**టీ మీడియా, మార్చ్ 15, టేక్మాల్ ప్రతినిధి:**

రోడ్డు పక్కనే ఇటుక బట్టీలు ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు ప్రజలు. ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేసి తన ఇష్ట రాజ్యంగా అక్రమ ఇటుక బట్టీ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా నిత్యం కొనసాగిస్తూ దారిన వెళ్లే ప్రజలకు విద్యార్థులకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరు పట్టించుకునే నాధుడే లేరు అనుకున్నట్టుగా అటువైపు సంబంధిత అధికారులు కన్నెత్తి చూడకపోవడం రెచ్చిపోతున్నారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని సర్మన్ కుంట గ్రామపంచాయతీ పరిధిలోని మెర్గన్ కుంటలో ఇటుక బట్టీలలో బాల కార్మికులతో పనిచేస్తున్నాను బాల కార్మిక చట్టానికి తూట్లు. ఒకవైపు ప్రభుత్వ అధికారులు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల కార్మికుల నిర్మూలన సంకల్పంతో ప్రచారాలు చేస్తూనే అవగాహన కల్పిస్తుంటే మరోవైపు తమకేమీ పట్టనట్లు ఇటుక బట్టీల నిర్వాహకులు బాల కార్మికులతోనే పనిచేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టిలు నడిపిస్తూ దానిలో బాలల చేత పని చేపిస్తున్నారు. బయట నుంచి వచ్చిన వలస కార్మికులు అందులో బాల కార్మికులు వారి జీవితం అంత ఇలా ఇటుక బట్టీలలో నలిగి పోవాల్సిందేనా ఇంత జరుగుతున్న పట్టించుకోని అధికారులు వారికి అందాల్సిన మామూళ్లు వారికి ముడుతున్నాయా అనే అనుమానం కూడా ప్రజల్లో వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా ఇటుక బట్టీలపై సంబంధిత అధికారులు త్వరిత గతినా చర్యలు తీసుకొని బాల కార్మికుల్ని రక్షించాలని ప్రజలు యువజన సంఘాల నాయకులు కోరుతున్నారు.

## శుభకార్యాల్లో పాల్గొన్న మల్లిబాబు యాదవ్

**టీ మీడియా ,మార్చి 15, కామేపల్లి:**



కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో జరిగిన వివాహం మరియు పుట్టువెంట్రుకల శుభకార్యాలలో కామేపల్లి మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొన్నారు. గత నెల 19వ తేదీ నుంచి ప్రారంభమైన శుభముహూర్తాల కార్యక్రమాల నేపథ్యంలో పలువురు రాజకీయ నాయకులు తమ వ్యక్తిగత పనులు ఉన్నప్పటికీ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు.పండితాపురం గ్రామానికి చెందిన మంజల రామారావు -- సుభద్ర దంపతుల కుమార్తె మంజు మరియు జమాల్‌ల వివాహం స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలో మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారు కలకాలం నిండు నూరేళ్లు ఆనందంగా, అన్యోన్య దాంపత్యంతో జీవించాలని మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. అదే సందర్భంగా మామిళ్ల చిన్న నరసయ్య మనవడు, మామిళ్ల మురళి -- శ్రీకావ్య దంపతుల కుమారుడు సిద్ధార్థ్‌కు పుట్టువెంట్రుకలు తీసిన కార్యక్రమం కూడా జరిగింది. ఈ శుభకార్యంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల మల్లిఖార్జున్ రావు, జంగా వెంకటరెడ్డి దంపతులు, చల్ల మల్లయ్య, దేరంగుల తిరుపయ్య, దేరంగుల రామారావు, శీలం పుల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, పాడిబండ ప్రసాద్, బాదావత్ నాగరాజు, బండి నాగేశ్వరరావు, మంజుల వెంకన్న, మంజుల నరసమ్మ, మంజుల భాస్కరరావు, తురక బిక్షం, నరసింగుల పుల్లయ్య, రాయల నాగశంకర్, వెంకన్న, సతీష్, రాయల ఉపేందర్, గొడుగు రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలో పర్యటించిన చైర్మన్

**టీ మీడియా. మార్చి 15. పెబ్బేరు:**

ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అభివృద్ధిలో భాగంగా నాలుగో వార్డులోని వినాయక నగర్ లో మునిసిపాలిటీ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి 4 వార్డ్ కౌన్సిలర్ దాసరి జమ్ములమ్మ శివకుమార్ పర్యటించారు ప్రతి ఇంటింటికి తిరిగి కాలనీ లో తాగునీటి సమస్యలు డ్రైనేజీ సీసీ రోడ్ కరెంటు స్తంభాలు పలు సమస్యల గురించి అడిగి తెలుసుకొని త్వరలోనే వాటికి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు తక్షణమే తాగునీటి సమస్యను పరిస్కరించాలని మునిసిపల్ సిబ్బందిని ఆదేశించారు కార్యక్రమంలో దాసరి పెద్ద రాములు రాజశేఖర్ సునీల్ రెడ్డి మహమ్మద్ మోహనగౌడ్ తిరుపతయ్య కరెంటు సిబ్బంది మునిసిపాలిటీ సిబ్బంది కాలనీవాసులు పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందజేసిన ఎమ్మెల్యే



**టీ మీడియా,మార్చి15,సింగరేణి(కారేపల్లి):**

పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాముఖ్యత ఇస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. పవిత్ర రంజాన్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం కుటుంబాలకు మంజూరైన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంను ఆదివారం కారేపల్లి జామే మస్జిద్ లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ చేతులమీదుగా అందజేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు పడుతున్న సంక్షేమాని, అభివృద్ధి కి లోటు లేకుండా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పీ. కృష్ణయ్య, సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, పగడాల మంజుల, సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ), ఎస్సై బైరు. గోపి మసీదు అధ్యక్షులు షేక్ మునీరుద్దీన్, ఉపాధ్యక్షులు షఫీ, మైనార్టీ నాయకులు తాజుద్దీన్,హనీఫ్,మజీద్ పాష (షేరు),యాకుబ్ అలీ. శంషుద్దీన్, సర్దార్, షేక్ అబ్దుల్ మతీన్ , యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ వేడుకలు

**టీ మీడియా మార్చి 15 , టేక్మాల్ ప్రతినిధి:**

మండల కేంద్రంలోని కుమ్మరి సుజాత రాజు దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంట్లోకి ఆదివారం అత్యంత వైభవంగా గృహ ప్రవేశం చేశారు. ఈ వేడుకకు టేక్మాల్ సర్పంచ్ సుధాకర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.సర్పంచ్ సుధాకర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను వీక్షించారు. అనంతరం నూతన గృహంలో అడుగుపెట్టిన సుజాత రాజు దంపతులను సర్పంచ్ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సుధాకర్ గారు మాట్లాడుతూ:పేదల సొంతింటి కల సాకారం కావడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతోందని, నేడు కుమ్మరి సుజాత రాజు తమ స్వగృహంలో అడుగుపెట్టడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు సుజాత రాజు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పేదల సంక్షేమానికి ప్రాముఖ్యత

## విద్యుద్ఘాతంతో కార్యదర్శి మృతి



**టీ మీడియా,మార్చి15,సింగరేణి(కారేపల్లి):** విద్యుద్ఘాతంతో పంచాయితీ కార్యదర్శి మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం మంగళ తండా లో ఆదివారం చోటుచేసుకుంది. కామేపల్లి మండలం గోవింద్రాలకు చెందిన లాకావత్ సురేష్(32) ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్నాడు. సురేష్ అత్తగారి ఇల్లు కారేపల్లి మండలం మంగళితండాలో ఉంటూ తిమ్మారావుపేట లో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆదివారం ఇంటి మరమ్మతుల నిర్వహిస్తుండగా ఇంటిలో ఉన్న విద్యుత్ ఇన్వర్టర్ వేరే గదిలోనికి తరలించే క్రమంలో విద్యుద్ఘాతానికి గురై పడిపోయాడు. అతనిని ఇల్లందు ఆసుపత్రి కి తరలిస్తుండగా ఇప్పటికే మృతి చెందాడు. మృతునికి భార్య ఖాజారాణి, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.



## రోడ్డు మరమ్మతులు

**టీ మీడియా, మార్చి 15, పెబ్బేరు:** ఆదివారంపెబ్బేర్ మున్సిపాలిటీలోని 12వ వార్డు ఆర్కే నగర్ లో వనపర్తి ప్రధాన రహదారి నుండి పాత ఎన్ హెచ్ సెవెన్ లింకు రోడ్డు గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లే రహదారిలో ప్రమాదం జరగకుండా మట్టి వేసి చధును చేయడం జరిగింది అదేవిధంగా హై స్కూల్ దగ్గర ఆంజనేయస్వామి గుడి దగ్గర గుంతలకు మట్టి కొట్టించి రోడ్డు చదును చేయడం జరిగింది గెలిచిన వార్డులో ప్రజల సమస్యలపై కొద్ది రోజుల్లోనే ప్రజా సమస్యల పైన దృష్టి పెట్టిన బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ అభివృద్ధి పథంలో తనదంటూ ముద్ర వేసుకొని ముందుకు వెళుతున్నారు కౌన్సిలర్ గా గెలుపొంది కాలనీ అభివృద్ధికి పాటు పడుతున్నావంటూ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఇట్టి కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి బజార్ బాలకృష్ణ ఉస్మాన్ వెంకట్ రెడ్డి మనోహర్ సురేష్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

## ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం

సమయంలో ధర్నాలు, ఆందోళనలు జరగకుండా ముందస్తుగానే సమాచారం అందుకుని, సమావేశాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

తెలంగాణ పోలీసులకు మంచి పేరు ఉంది : ఈసారి శాసన మండలి, అసెంబ్లీ సమావేశాలు ఒకే ప్రదేశంలో జరుగుతున్నాయని, అందువల్ల అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. మండలి సమావేశాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమష్టిగా పని చేయాలని, అవసరమైన నోడల్ అధికారులను, లైజనింగ్ ఆఫీసర్లను నియమించాలని సూచించారు. పెండింగ్?లో ఉన్న ప్రశ్నలకు వెంటనే సమాధానాలు పంపించాలని తెలిపారు. తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశంలోనే సమర్థవంతమైనదని, మంచి పేరు ఉన్నదని కొనియాడారు. శాసన మండలి సమావేశాలు సజావుగా జరిగే విధంగా సహకరించాలని కోరారు.

**తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ**

ఈ సమావేశాల్లో ధర్నాలకు ఎక్కువగా పిలుపునిచ్చే అవకాశాలు ఉన్నాయని, చలో అసెంబ్లీ కార్యక్రమాలు జరగకుండా చూడాలని, సమావేశాలకు హాజరయ్యే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మొదటి రోజు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ జరుగుతుందని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సభలు సజావుగా జరగడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన పూర్తి సహాయ, సహకారాన్ని అందిస్తామని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కో–ఆర్డినేషన్ కోసం ప్రతి శాఖ నుంచి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తామన్నారు. ఈ సమావేశంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, ఫైనాన్స్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, స్పెషల్ ఫైనాన్స్ సెక్రటరీ సిక్తా పట్నాయక్, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల

- ప్రవర్తనా నియమావళి అమల్లోకి



మే 23న.. పుదుచ్చేరిలో జూన్ 15న అసెంబ్లీ పదవికాలం ముగియనుంది. ఎన్నికల తేదీలు ప్రకటించడంతో వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

**ఎన్నికల షెడ్యూల్ వివరాలు**

మరోవైపు ఎన్నికల ప్రకటనకు ముందే రాజకీయ పార్టీలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నాయి. ముఖ్యంగా ప్రధాని మోదీ వరుస పర్యటనలతో బిజీ కాబోతున్నారు. ఇప్పటికే అసోంలో భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. షిల్లాంగ్–సిల్చార్ కారిడార్ వంటి భారీ ప్రాజెక్టులను ప్రారంభించడం ద్వారా అభివృద్ధి అజెండాను ముందుకు తీసుకువస్తున్నారు. త్వరలోనే బెంగాల్, తమిళనాడు, కేరళ ప్రాంతాల్లో కూడా పలు సభలు నిర్వహించే ప్రణాళిక సిద్ధమవుతోంది. బెంగాల్‌లో పరిశ్రమలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తూ రాజకీయ సందేశం ఇవ్వాలన్న లక్ష్యం కనిపిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీ బలం పెంచే లక్ష్యంతో తమిళనాడు, పుదుచ్చేరిలో భారీ ర్యాలీలు నిర్వహించాలి బీజేపీ అగ్రనాయకత్వం ప్లాన్ చేస్తోంది.



# పోచమ్మ బోనాల వేడుకల్లో మున్సిపల్ చైర్మన్

**టీ మీడియా, మార్చి 15,సుల్తానాబాద్:** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో ఆదివారం జరిగిన పోచమ్మ బోనాల వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ పాల్గొన్నారు, మున్సిపల్ పరిధిలో పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... ప్రజలు ఆనందంగా, భక్తి శ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ పోచమ్మ తల్లిని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, యువకులు మరియు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# మంత్రి దామోదర్ రాజనర్సింహను

## -కలిసిన టేక్మాల్ మండల ప్రజాప్రతినిధులు

**టీ మీడియా, మార్చి 15, టెక్మాన్ ప్రతినిధి:** మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని కోరంపల్లి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆ గ్రామ ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనుల గురించి, మౌలిక సదుపాయాల కల్పన గురించి మంత్రికి వివరించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండల ప్రెసిడెంట్ నిమ్మ రమేష్, జిల్లా ఆర్టీఏ మెంబర్ మల్లారెడ్డి, కోరంపల్లి ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### మొయినాబాద్ ఫామ్‌హౌస్...

# కాల్పుల కలకలం

యోచిస్తున్నట్లుగా తెలుస్తోంది.

**మొయినాబాద్‌లో కాల్పులు కలకలం**

హైదరాబాద్ నగర శివారు మొయినాబాద్ అజీజ్‌నగర్ ప్రాంతంలో బీఎమ్ఆర్ ఫామ్ హౌజ్‌లో డ్రగ్ పట్టుబడింది. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో మద్యంతో పాటు డ్రగ్ పార్టీ జరుగుతున్నట్లు రాత్రి 9 గంటలకు ఈగల్ టీంకు సమాచారం వచ్చింది. సమాచారాన్ని అందుకున్న ఈగల్ టీం, ఎస్ఓటీ, స్థానిక పోలీసులు ఫామ్‌హౌస్ పై రాత్రి 9:30కి రైడ్ చేశారు. ఈ రైడ్‌లో రాజకీయ, వ్యాపార, రియల్ ఎస్టేట్ రంగాలకు చెందిన పదిమంది మద్యం, డ్రగ్, హుక్కా సేవిస్తూ పోలీసులకు దొరికారు. పదిమందిలో 9 మంది పురుషులు కాగా ఒకరు మహిళ ఉన్నారు. పోలీసులను చూసి దిల్లీకి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి నమిత్ మిశ్రా, రితేష్ రెడ్డికి చెందిన తుపాకీతో ఒక రౌండ్ కాల్పులు జరిపారు. దీంతో పోలీసులు అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. తరువాత అక్కడున్న పది మందికి డ్రగ్ కిట్ ద్వారా పరీక్ష చేయగా ఐదుగురికి పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. మరింత నిర్ధారణ కోసం రక్త నమూనాలను తీసుకునేందుకు ఈ ఐదుగురిని ఆసుపత్రికి పంపించారు. ఫామ్‌హౌస్?లో రాత్రి 9:30 నుంచి ఉదయం 2 గంటల వరకు తనిఖీలు చేసి మద్యం బాటిళ్లతో పాటు 2గ్రాముల వైట్



పౌడర్‌ను సీజ్ చేశారు.

**ఐదుగురికి పాజిటివ్**

ఫామ్‌హౌస్‌పై జరిపిన దాడిలో పదిమంది రాజకీయ, వ్యాపార, రియల్ ఎస్టేట్ రంగాలకు చెందిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్, దిల్లీ రియల్ ఎస్టేట్ వ్యాపారి నమీత్ మిశ్రా, యం.రమేష్, శ్రవణ్ కుమార్, విజయ్ కృష్ణ, రితేష్ రెడ్డి, కాసిక్ రవి, అర్జున్ రెడ్డి, శర్వీ రెడ్డిలు ఉన్నారని చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ తెలిపారు. పది మందిలో 9 మంది పురుషులు శర్వీరెడ్డి అనే మహిళ ఉన్నట్లు చెప్పారు. కాసిక్ రవితో కలిసి ఆమె పార్టీకి వచ్చిందన్నారు. డ్రగ్ టెస్ట్ కిట్ ద్వారా పరీక్ష చేస్తే రోహిత్ రెడ్డి, నమీద్ మిశ్ర, రీతేష్ రెడ్డి, కాసిక్ రవి, అర్జున్ రెడ్డి అనే ఐదుగురికి పాజిటివ్ వచ్చిందన్నారు. మరింత నిర్ధారణ కోసం రక్తనమూనాలను ఆసుపత్రికి పంపించామన్నారు. 2 గ్రాముల వైట్ పౌడర్‌ను సీజ్ చేశామని.. పరీక్షించిన తరువాత అది డ్రగ్స్?నా కాదా తెలుస్తుందన్నారు. పాజిటివ్ వచ్చిన వాళ్లు వారం కింద సిమ్లా నుంచి వచ్చాం, గోవా నుంచి వచ్చాం అక్కడ సేవించినట్లు చెబుతున్నారన్నారు. రక్త నమూనాలను పరీక్ష కోసం ఎఫ్ఎస్ఎల్‌కు పంపిస్తామని రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటామని డీసీపీ తెలిపారు.

# అంబరాన్నంటిన స్మార్ట్ కిడ్జ

- గ్రాడ్యుయేషన్ డే వేడుకలు
- కనువిందు చేసిన చిరు మువ్వల సందడి.






**టీ మీడియా, మార్చి 15,ఖమ్మం:** స్థానిక స్మార్ట్ కిడ్జ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే సంబురాలు అంబరాన్నంటాయి. డిజిటల్ లైట్ల వెలుగుల్లో అతిపెద్ద వేదికపై చిన్నారులకు నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో పట్టాలు అందుకున్న చిన్నారులు మురిసిపోయారు. చిరుమువ్వల సందడితో నృత్యాలు చేస్తూ అతిథులను , తల్లిదండ్రులకు చిన్నారులు స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య పర్యవేక్షణలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు నగర మేయర్ పూనకొల్లు నీరజ ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ ఈ పాఠశాలలోని చిన్నారులు ఒత్తిడి లేని చదువులతో స్వేచ్ఛగా ఆడుతూ పాడుతూ గ్రాడ్యుయేషన్ డే పట్టాలు అందుకోవడం హర్షనీయంఅన్నారు. చిన్నారులు స్టేజి పైకి ధైర్యంగా వచ్చి మురిసిపోతూ గ్రాడ్యుయేషన్ పట్టాలు అందుకోవడమే కాకుండా హుషారుగా నృత్యాలు ప్రదర్శించడం ముచ్చటేస్తుందని తెలిపారు. చిన్నారుల నుంచి మొదలుకొని ఐదవ తరగతి విద్యార్థుల వరకు ప్రాథమిక విద్యను అందించడంలో ఖమ్మం నగరంలో తిరుగులేని విద్యాసంస్థగా స్మార్ట్ కిడ్జ పాఠశాల విద్యా సేవలు అందించడం గర్వించదగిన విషయం అన్నారు. విద్యార్థులను ఆల్ రౌండర్ లు గా తీర్చి దిద్దుతున్న స్మార్ట్ కిడ్జ పాఠశాలకు తల్లిదండ్రులు ఎల్లప్పుడూ తమ సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధతో విద్యను అందించడం వలన గత 14 సంవత్సరాలుగా తల్లిదండ్రులు తమ పాఠశాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గ్రాడ్యుయేషన్ డే అనేది చిన్నారులలో మధుర జ్ఞాపకంగా నిలిచిపోవాలనే ఉద్దేశంతో ఈ వేడుకను గ్రాండ్ గా నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మాట్లాడుతూ చిన్నారులపై ఒత్తిడి లేని విద్యను అందిస్తున్నామని చిన్నారుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రత్యేక విద్యా విధానం ద్వారా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డి ఎం అండ్ హెచ్ ఓ కళావతి భాయి ,స్థానిక కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు . సభలో గ్రాండ్ పేరెంట్స్, పేరెంట్స్ వేదికపై తమ చిన్నారులకు స్మార్ట్ కిడ్జ పాఠశాల అందిస్తున్న ఒత్తిడి లేని విలువలతో కూడిన విద్యను నేర్పుతున్న విధానాన్ని ప్రశంసించారు. అనంతరం చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందించారు. డిజిటల్ లైట్ల వెలుగుల్లో గ్రాడ్యుయేషన్ పట్టాలు అందుకున్న చిన్నారులు పలు రకాల సంస్కృతిక కార్యక్రమాలలో కనువిందు చేశారు. సాంప్రదాయ, జానపద, సినిమా పాటలకు స్టెప్పు లేస్తూ కేరింతలు కొడుతూ వేదికపై సందడి చేశారు. తమ చిన్నారులు గ్రాండ్ గా వేదికపై గ్రాడ్యుయేషన్ పట్టాలు అందుకోవడం నృత్యాలతో అలరించడంతో తల్లిదండ్రులు మురిసిపోయారు.

### ఏప్రిల్ నెలాఖరుకి

# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పూర్తి

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**



**టీ మీడియా, మార్చి 15,కొణిజర్ల:** ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం కొణిజెర్ల మండలంలో పర్యటించి అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆయిల్ పామ్ మొక్కలు తీసుకొచ్చి మొదటిసారిగా నాటడం జరిగిందని అన్నారు. అప్పటివరకు మనకు ఈ పంట లేదని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కూడా ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం అనుమతులు తాను సాధించినట్లు మంత్రి అన్నారు. మల్టీ నేషనల్ కంపెనీ గోద్రెజ్ వ్యవసాయ ఉత్పత్తులపై దృష్టి సారించిందని, ఏపీలో గతంలోనే ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారని ప్రస్తుతం ఖమ్మంలో ఫ్యాక్టరీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ తో పాటు ఇక్కడ రీసెర్చ్ డెవలప్మెంట్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. ఈ నెల 22న సిద్దిపేట జిల్లాలో సీఎం రేవంత్ చేతుల మీదుగా జరిగే నూతనంగా నిర్మించిన నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రైతులందరూ వెళ్లాలని, అక్కడ 3 రోజుల పాటు వ్యవసాయ ప్రదర్శన ఉంటుందని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూలి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రావడం ద్వారా రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ప్రాజెక్ట్ డిజిఎం., సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**డిజిటల్ మీడియా మిత్రులకు ఆహ్వానం**

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన
డిజిటల్ మీడియా ఇతిక్స్ కోడ్ 2021
అమలు కోసం, మన ఆత్మ గౌరవం కోసం,
జర్నలిస్టులుగా గుర్తింపు కోసం,
ఖమ్మం గడ్డ నుండి ఉద్యమానికి కార్యాచరణ చేద్దాం

సమిష్టిగా చర్చించి
కార్యక్రమం రూపొందిద్దాం

ఇట్లు
టీ-మీడియా కుటుంబం
తెలుగు డిజిటల్
సెల్ : 8919710365

**ముఖ్య సమాచారం**

టి మీడియా (తెలుగు డిజిటల్..ఛాలెంజ్)
టి మీడియా (తెలుగు డిజిటల్ ) అనుమతులు కుటుంబ సభ్యులు(రిపోర్టర్స్ తోసహా) వివరాలు /హోదా /ఫోన్ నంబర్ తో సహా. ఈ పేపర్ క్రింద ప్రతీ రోజు పేపర్ తో పాటు కన పడే విదంగా.ఆన్లైన్ లోపెట్టటం ప్రారంభం అయింది.

ఈ పని ఎ మీడియా సంస్థ /ఇతర కార్పొరేట్ సంస్థ లు వారు చెయ్యరు./చెయ్యలేదు.

టి మీడియా గురించి చులకన మాట్లాడే వారికీ ఇదే మా ఛాలెంజ్..మీ మీడియా ఏంటీ..? మీ రు ఏంటి అనే ప్రతీ ఒక్కరిని..టి మీడియా ఈ పేపర్ గూగుల్ లో ఓపెన్ చెసి చూసు కొండి .

-యూట్యూబ్ /ఇనిస్ట /వెబ్ సైట్ లో కూడా పై వివరాలు పెట్టటం జరుగుతుంది.